# పండగొచ్చింది!

పి.లక్ష్మి



"ఒసేయ్ కాంతం నా కళ్ళజోడు యిలా పట్రా ఏవో ఉత్తరాలొచ్చేయి" వాలు కుర్చీలో కూర్చున్న వరంధామయ్యగారు భార్యని కేకేశారు.

చేస్తున్న పని ఆపి భర్త కళ్ళజోడుతో క్షణంలో అక్కడ హాజరైంది. కళ్ళజోడు వరంధామయ్యగారి కందించి తానూ ఒక వారగా నుంచుంది కాంతమ్మ ఆతృతగా, ఉత్తరాలెవరెవరు వ్రాశారో తెలుసుకుందామని.

"మన పెద్దబ్బాయి రాశాడే .... పండుగొస్తోంది కదా.... ఎలాగూ భద్రాచలం వెళ్దామనుకుంటున్నారట. అదేదో నాలుగు రోజులు సెలవులు కలిసొచ్చాయిట ... అందరం కలిసి ఉన్నట్లుంటుందిట.. పండుగకి వస్తారుట.... అదీ సంగతి.

"రెండవది.యిది మన రెండవ అమ్మాయి వ్రాసింది. మన అల్లుడుగారు పండుక్కి యిక్కడికి రావాలని పట్టుబడుతున్నారుట. తనకేమో యిష్టంలేదుట. "మనవంతు రెండు పండుగలు అయిపోయాయి కదండీ. ఉంగరం, బట్టలు, సైకిలు తెచ్చుకోవలసిన వన్నీ తెచ్చుకున్నాం. ఇంక మా చెల్లి పెళ్ళి కూడా అయిపోయింది కాబట్టి-మనం పాతబడిపోయినట్లే! హాయిగా మనింట్లో మనం జరుపుకుందామ"ని నచ్చజెప్పిందిట. కాని లాభం లేకపోయిందిట. 'నేనేం మీ నాన్నని అడుక్కున్నాననంటావా! ఏదో శక్తి ఉంది.పిలిచేరు కాబట్టి వెళ్ళేం-తెచ్చుకున్నాం ఇక్కడుంటే యిప్పుడు మా చెల్లిని. బావగారిని మొదటి పండక్కి పిలిచి ఏదో పెట్టాలి. అసలే ఈనెల ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి. నేను చూచాయగా మొన్ననే మా చెల్లికి ఉత్తరం రాసి పడేసాను,మా మామగారు రమ్మంటున్నారు వెళ్తామని.యింక నా మాటకి తిరుగులేదు' అన్నారుట అల్లుడు.!" ఉత్తరం ప్రక్కన పెట్టి భార్య వైపు చూసి అర్థవంతంగా నవ్వేరు."ఇంక నేడో. రేపో ఆఖరి అమ్మాయీ ఉత్తరం రాస్తుంది. రాసినా రాయకపోయినా వాళ్ళకిది రెండవ పండుగ కాబట్టి పిలవక తప్పదనుకో...

అబ్బాయి, కోడలు యెలాగూ శెలవులకి వస్తారు. కాబట్టి కాంతం, యింక పండగంతా నీదే! పండుక్కి మన యిల్లు ముగ్గురు కూతుళ్ళు, ముగ్గురు అల్లుళ్ళు, కొడుకు, కోడలు, మనుమలతో కళకళలాడిపోతుంది" అన్నారు చిద్విలాసంగా నవ్వుతూ.

"ఆఁ ఆపైన అప్పులవాళ్ళతో కిటకిటలాడుతుంది." అంది కాంతమ్మ చేతులు త్రిప్పుతూ అక్కడే చతికిలబడి.

ఇద్దరూ ఆలోచనలో పడ్డారు.. ఇంతమందీ వస్తే బట్టలు పెట్టి సాగనంపే స్తోమతు లేదు. .ఈ గడ్డు సమస్య గట్టెక్కేదెలా?

"కాంతం!" ఏదో ఆలోచన తట్టి పిలిచారు వరంధామయ్యగారు. "పండుగ ఇంకా పదిరోజులుంది కదా?" అన్నారు సాలోచనగా.

"ఇవాల్టికి సరిగ్గా పది రోజులుందండీ." అంది కాంతమ్మ, ఆతృతగా ముందుకి వంగుతూ.

"ఒకలా చేద్దామా?"

"చెప్పండి..."

"మనమిద్దరం తీర్థయాత్రలకి బయల్దేరుతున్నట్లుగా అందరికీ ఉత్తరాలు రాసి పడేస్తాను.... ఎలాగుంది అయిడియా?"

ఒక్కక్షణం ఆలోచించి కాంతమ్మ.... "అమోఘంగా ఉంది. ఈ రోజే రాసి పడేయండి" అంది.

"ఊఁ ఊఁ...తొందర పడ్డు.... ఇంత ముందుగా రాస్తే చాలా ప్రమాదముంది.... ఏమిటో తెలుసా? మన రెండవ అల్లుడున్నాడు చూశావూ? అసాధ్యుడు....తనూ బయల్దేరతానంటాడు. అందుకని రెండు రోజులు పోయాక ఈ ఉత్తరాలేవీ మనకి అందనట్లుగా మామూలుగా రాసి పడేస్తాను" ఒక నిర్ణయానికి వచ్చి ఇద్దరూ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు.

* * *

"ఏముందీ రేపే పండుగ.... యేం చెయ్యమంటారు పిండివంటలు?"

"సింపుల్‌గా వుంటుంది. పెరుగు గార్లు, సేమ్యా పాయసం చేసెయ్యి. దెబ్బతో మన పాచికపారి యెవ్వరూ రాలేదు చూసేవా కాంతం!అయిడియా అంటే అలాగుండాలి." తన తెలివికి తనే మురిసిపోతున్నారు వరంధామయ్యగారు.

వీధిలో రిక్షాలు ఆగాయి. అదురుతున్న గుండెలతో ముందుకివంగిన వరంధామయ్యగారు కొయ్యబారిపోయారు .... ముగ్గురు అల్లుళ్ళు, కూతుళ్ళు.

"ఏమిటి మామగారూ అలా చూస్తూ

వుండిపోయారు. క్లుప్తంగా రెండు ముక్కల్లో చెప్పేస్తాను. వినండి. భోజనాలు అయిం తర్వాత తీరిగ్గా మాట్లాడుకుందాం. టిక్కెట్ల రిజర్వేషన్‌కి స్టేషనుకి వెళ్ళినప్పుడు మీ పెద్ద ల్లుడుగారు కూడా కలిసేరు. ఇద్దరం ఒకే రోజుకి రిజర్వ్ చేయించేసుకున్నాం. రెండు రోజుల క్రిందట ఇక్కడికి వస్తూ యేదో ఆఫీసు పనిమీద పద్మ (పరంధామయ్యగారి ఆఖరి కూతురు) వాళ్ళ ఆయన మా ఇంట దిగేరు. అందరం కలిసే బయల్దేరిపోయాం. మొత్తంమీద చిన్న పిక్నిక్‌లా జరిగిందను కోండి జర్నీ...." రెండవ అల్లుడు చెప్తూ వుంటే 'మరి మేము యాత్రలకి వెళ్తు న్నట్లు రాసిన ఉత్తరాల సంగతేమిట'ని అడగలేక. మానలేక అవస్థపడిపోతూ క్వశ్చన్ మార్క్ ముఖంతో కృంగి పోతున్న పరంధామయ్యగారు "పోస్ట్" అన్న కేకకి వీధిలోకి నడిచారు.

"బేరింగ్ సార్! రిటర్న్ అయివచ్చాయి!" ఒక్కొక్కదానికి ఇరవయ్యేసి పైసలు చెల్లించి మూడు కవర్లు అందుకుంటున్న పరంధామయ్య తన తెలివికి తనే తిట్టు కుంటూ లోపలికి నడిచారు.... ఇంట్లో ఆర్నెల్ల క్రితం కొన్న కవర్లేవో ఉంటే చూసుకోకుండా రాసి పడేశాడు! పోస్టల్ వాళ్ళ ధర్మమా అని తనకే బేరింగుతో భద్రంగా తిరిగివచ్చాయి.

"అన్నట్లు మర్చిపోయాను మామగారూ.. రెండురోజుల క్రితం వచ్చింది మాకి ఉత్తరం. మీరు రాసేది క్షేమ సమాచారమే అది ఇక్కడికి వస్తే యెలాగూ తెలుస్తుంది కదా. ఆ మాత్రం దానికి ఇరవై పైసలు దండ గని నేనే 'రెఫ్యూజ్' చేసి రిటర్న్ చేశాను" అల్లుడి మాటలు వినపడటంలేదు పరంధా మయ్యగారికి.

చిలక కొయ్యకి తగిలించిన కండువా భుజంమీద వేసుకుని వీధిలోకి నడిచారు (అప్పుకోసం!).

చిన్న కూతురికి ఉత్తరం అందలేదు.... అందిన యిద్దరూ తిరగ్గొట్టారు!

అలికేసిన పొయ్యి మళ్ళీ రాజెయ్యడానికి కాంతమ్మ వంటింట్లోకి నడిచింది వీర వంగా. ●





## సైనిక స్కూలు-కోరుకొండ 1985 ప్రవేశపరీక్షలు

1985 ఫిబ్రవరి 24,25 లలో 6వ తరగతి ప్రవేశపరీక్షలు జరుగును.

### క్లాసులు నవంబరు 1 నుండి ప్రారంభం!

బాలుర వయస్సు 1985 జూలై 1వ తేదినాటికి 10-12 సం॥ మధ్య నుండవలెను. రక్షణ శాఖ, సైనిక, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు కులము, షెడ్యూలు జాతులవారికి ప్రత్యేక రిజర్వేషన్లు కలవు.
కోరుకొండ సైనిక స్కూలుతో సమానముగా ప్రారంభించబడి, చక్కటి హాస్టలు వసతితో పై పరీక్షలకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలో శిక్షణ నిచ్చుటలో పేరెన్నికగన్న

**దక్షిణ భారత దేశమునందలి ప్రప్రథమ విద్యాసంస్థ**

స్థాపితము 1962 ఫోన్: 22084



# శ్రీవిద్యావిహార్

(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)

లక్ష్మీపురం నగర్, రింగ్‌రోడ్, గుంటూరు-522006

బ్రాంచి: దాసరివారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2

**నర్సరీ నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు తెలుగు మీడియంలో క్లాసులు కలవు.**

PRAGATHI





## 1985 అడ్మిషన్లు



# మధు

ఫిల్మ్ & టి.వి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యాక్టింగ్

సినిమా, టి.వి.లలో నటించాలనే
అభిలాష గల యువతీ,
యువకులకు
అత్యాధునిక రీతిలో పూర్తి
శిక్షణ యిస్తున్న మా సంస్థ
మొదటి బ్యాచ్ విద్యార్థులు
నటులుగా సినీరంగం ప్రవేశించిన
శుభ సమయంలో-

1985 జనవరి నుండి ప్రారంభం
కానున్న క్లాసులలో చేరదలచిన
విద్యార్థులకు అక్టోబరు
15 తేది నుండి అప్లికేషన్లు
పంపబడును. పూర్తి
చేయబడిన అప్లికేషన్లు
మాకు చేరవలసిన ఆఖరు
తేది: 15-12-1984

అర్హత కలిగిన విద్యార్థినులకు
ఉచిత విద్య, వసతి, భోజన
సదుపాయం కలదు. వెనుక
బడిన కులాలు, తరగతులకు
చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు
స్కాలర్ షిప్పులు గలవు.

**విద్యార్థినీ, విద్యార్థులకు**
ప్రత్యేక హాస్టలు
వసతి కలదు

అప్లికేషన్లు: "మధు ఫిల్మ్స్ & టి.వి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యాక్టింగ్, హైదరాబాద్" పేర పై అడ్రసుకు రు॥ 30 ల డిమాండ్ డ్రాఫ్టు పంపినచో రిజిష్టర్డ్ పోస్టులో అప్లికేషన్ పంపబడును.

దేవదాస్ కనకాల
ప్రిన్సిపాల్

వి. మధుసూదనరావు
ఛైర్మన్